క్లుప్తంగా

రూ.1.30 కోట్లతో ఇంటింటి కుళాయిలు



బోర్‌వెల్ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

దేవరాపల్లి: ఎ.కొత్తపల్లిని దశాబ్దాలుగా వెంటాడుతున్న తాగునీటి సమస్యకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. జల జీవన్ మిషన్ నుంచి ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు రూ.1.30 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో రెండు బోరు వెల్ పనులను వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అల్లు సూర్యనారాయణ, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ శుక్రవారం ప్రారంభించారు. పెద్దాడ సన్యాసిరావు, బోర్ మెకానిక్ జగన్నాథం పాల్గొన్నారు.

రూ.30 లక్షలతో మంచినీటి పథకం



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ రామధర్మజ

మాడుగుల: స్థానిక పంచాయతీ శివారు రామచంద్రాపురంలో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు జల్ జీవన్ మిషన్ నుంచి రూ.30 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు రూ.20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి పథకం ట్యాంకు నిర్మాణానికి ఎంపీపీ వేమవరపు రామధర్మజ కొబ్బరి కాయ కొట్టి శుక్రవారం పనులు ప్రారంభించారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, మండల సచివాలయాల కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు ఎడ్ల హేమంత్ కుమార్, వార్డు మెంబరు ఎడ్ల పైడితల్లమ్మ పాల్గొన్నారు.

ఏలేరు కాలువ గట్టుకు కాంక్రీటు



కాంక్రీటు పనులు చేయిస్తున్న జేఈ నానాజీ

నాతవరం: మండలంలో ఏలేరు కాలువ గట్టుపై 65 కిలోమీటరు వద్ద సీసీరోడ్డు పనులు చేపట్టారు. మన్యపురట్ల, బుచ్చెంపేట, కె.ఆర్.పురం గ్రామాలకు రాకపోకలు సాగించే ఏలేరు కాలువ గట్టుపై ప్రధాన రోడ్డుకు మరమ్మతులు చేశారు. ఉప్పరగూడెం, ఎ.పి.పురం సమీపంలో కాలువ గట్టు పటిష్టం చేశారు. అనంతరం జేఈ మాట్లాడుతూ మండలంలో దెబ్బతిన్న కాలువ గట్టును గతంలో మట్టి లేదా గ్రావెల్‌తో మరమ్మతులు చేసేవారన్నారు. దాని వల్ల ప్రతి సారీ తుపాను సమయంలో కొట్టుకుపోతుందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని కాంక్రీటు పనులు చేస్తున్నామని విస్కో జేఈ నానాజీ శుక్రవారం తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిపించిన అధికారులు



వద్దాదిలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద అధికారులు

బుచ్చెయ్యపేట: వద్దాది అంగన్‌వాడీ -5 కేంద్రాన్ని శుక్రవారం అధికారులు తెరిపించారు. అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె బాట పట్టడంతో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వ పౌష్టికాహారం అందడం లేదు. దాంతో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, బుచ్చెయ్యపేట ఎస్‌ఐ కుమారస్వామి, వద్దాది ఈవో లవరాజు తదితరులు ఈ కేంద్రాన్ని తెరిపించారు. స్థానిక డ్వాక్రా మహిళలకు కేంద్ర నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. మిగిలిన కేంద్రాలు తెరిపించి పౌష్టికాహారం అందేలా చూస్తామని సూపర్‌వైజర్ తెలిపారు.

రోలుగుంట ఎంపీడీవోగా విజయకుమార్



రోలుగుంట: ఎంపీడీవో ఎం.విజయకుమార్ డిప్యుటేషన్‌పై ఇక్కడకు వచ్చి శుక్రవారం విధుల్లో చేరారు. ఇక్కడ ఎంపీడీవో కె.ప్రభాకరావు డిప్యుటేషన్‌పై పద్మనాభం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ మండలాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.



విద్యార్థినులకు డిజిటల్ బోధన



విద్యార్థినులకు హ్యాండ్ వాష్ కుళాయిలు, ఆర్వో వాటర్ ప్లాంట్



వద్దాది కేజీబీవీ పాఠశాల

కేజీబీవీ చాప్టర్ - 2



గత పాలనలో..

అరకొర తరగతి గదులు, చాలీచాలని బాత్‌రూములతో విద్యార్థినులు అవస్థలు పడేవారు. ఆరుబయట నేలపైన, చెట్ల కింద బోధన సాగేది. పూర్తి స్థాయిలో పుస్తకాలు ఇవ్వకపోవడం వల్ల తీసికట్టుగా పరీక్ష ఫలితాలు వచ్చేవి. నాసిరకం భోజనంతో డ్రాపౌట్ అయ్యేవారు. పాఠశాలకు గేట్లు లేకపోవడంతో గేదెలు, కుక్కలతోపాటు ఇతరులు లోపలికి ప్రవేశించడం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు.

ప్రస్తుత పాలనలో..

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాలకు గేటుతోపాటు మినరల్ ఆర్వో ప్లాంటు, వెస్టర్న్ మరుగుదొడ్లు, అధునాతన టైల్స్, బెంచీలు, రంగులతో కొత్తగా నిర్మించిన అదనపు తరగతి గదులు, మహనీయుల కుడ్యచిత్రాలు, విద్యుత్తు సరఫరాతోపాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. వెరసి కార్పొరేటుకు దీటుగా మెరుగైన వసతులు కల్పించి విద్యార్థినుల ఉన్నత చదువులకు బీజం వేసింది. ఫలితంగా ఈ ఏడాది పది, ఇంటర్‌లో విద్యార్థినులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు.

- నాడు - నేడు నిధులతో అభివృద్ధి
- గతంలో కంటే మెరుగైన వసతులు
- ఇంటర్ వరకు స్థాయి పెంపు
- శతశాతం ఉత్తీర్ణత
- వద్దాది కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ప్రగతి

బుచ్చెయ్యపేట: డ్రాపౌట్‌తోపాటు పేద బాలికలను బడి బాట పట్టించి మహిళల్లో అక్షరాస్యత శాతం పెంచడానికి ఏర్పాటైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పురోగతి సాధిస్తున్నాయి. ఇందుకు నిదర్శనంగా వద్దాది కేజీబీవీ(గురుకులం) నిలుస్తోంది. ఇక్కడ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే బుచ్చెయ్యపేట మండలానికి గుర్తింపును తీసుకొచ్చింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాడు - నేడు పథకంలో రూ.91 లక్షలతో అభివృద్ధి పనులు చేసి పాఠశాలలో రూపురేఖలు మార్చేసింది. పైగా ఇంటర్ వరకు స్థాయి పెంచడంతో వందలాది మంది విద్యార్థినులు కాలేజీ చదువులకు దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాస తప్పింది. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాల కాలంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విద్యకు అధిక ప్రాధాన్యమిస్తుందని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థినులు



పాఠశాల ముఖ ద్వారం, అంతరచిత్రంలో సీసీ కెమెరా



మహనీయుల కుడ్యచిత్రాలు

వద్దాది కేజీబీవీ సమగ్ర వివరాలు

ఏర్పాటైన సంవత్సరం : 2004	కొత్తగా నిర్మించిన గదులు - 10	ఫ్యాన్లు - 20
ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ - 2020 జూన్	మరుగుదొడ్లు - 13	నీటి హ్యాండ్ ట్యాప్‌లు - 12
పాఠశాల విద్యార్థినులు - 199	కళావేదిక- 1	పెరిగిన సిబ్బంది - 13
ఇంటర్ విద్యార్థినులు - 77	మెయిన్ గేటు - 1	మెడికల్ యూనిట్ - 1
మంజూరైన నిధులు - రూ. 91 లక్షలు	ఆర్వో ప్లాంట్ - 1	సీసీ కెమెరాలు - 5

అన్ని సౌకర్యాలు సమకూరాయి..



నేను ఆరో తరగతిలో చేరినపుడు గదులు చాలక, బాత్‌రూములు సరిపోక చాలా ఇబ్బందులు పడేవాళ్లం. నేలపైన మట్టిలో కూర్చొనేవాళ్లం. బట్టలు మాసిపోయేవి. పాఠశాలకు గేటు లేక పందులు, ఇతరులు రావడంతో భయభ్రాంతులకు గురయ్యేవాళ్లం. ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలు సమకూరాయి. కార్పొరేట్ స్కూలులో చదువుతున్నట్లు అనిపిస్తోంది.

– పి. జగదీశ్వరి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని

కాలేజీ చదువులకు వెళ్లే ప్రయాస తప్పింది



నేను ఆరో తరగతిలో చేరాను. పదో తరగతి పాసైన తర్వాత ఈ పాఠశాలను విడిచి ఇంటర్ ఏ కాలేజీలో చేరాలన్న బెంగ ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నేను చదువుకుంటున్న పాఠశాలలోనే స్థాయిని పెంచి ఇంటర్ చదువుకునే అవకాశం కల్పించింది. ఇక్కడే ఇంటర్ బైపీసీ చదువుతున్నా. నా ఫ్రెండ్స్ మధ్యనే నా బాల్యం, చదువు కొనసాగడం ఆనందంగా ఉంది.

– ఎస్. జయమాధురి, ఇంటర్ సెకండియర్ విద్యార్థిని

నాణ్యమైన బోధన అందిస్తున్నాం



విద్యార్థినులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడంతోపాటు బోధన సిబ్బంది 13 నుంచి 26కి పెంచాం. పదో తరగతి, ఇంటర్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించగలిగాం. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థినులకు బోధన అందిస్తున్నాం.

– కోసూరి అన్నపూర్ణ, ప్రిన్సిపాల్ కేజీబీవీ, వద్దాది

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



చోడవరంలో విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంఈవోలు



కె.కోటపాడులో నమూనాలను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ అనురాధ

చోడవరం రూరల్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 8, 9, 10 తరగతుల విద్యార్థులు, వ్యక్తిగత, బృందాల ద్వారా చేపట్టిన వివిధ రకాల ప్రాజెక్టులతోపాటు, ఉపాధ్యాయ విభాగంలోను తమ వైజ్ఞానిక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. 25 విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ ప్రదర్శనను ఎంఈవోలు జయలక్ష్మి, సింహాచలం ప్రారంభించారు. ఇక్కడ ఉత్తమంగా నిలిచిన ప్రాజెక్టులను జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తామని తెలిపారు.న్యాయనిర్ణేతలుగా ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, పద్మావతి, సందర్‌సింగ్, జగన్నాథరావు, రాము, శేషగిరిరావు వ్యవహరిస్తున్నారు. సీఆర్పీ కె.వి.ఎం.నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

కె.కోటపాడు: వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత బయటపడుతుందని జెడ్పీటీసీ ఈర్లె అనురాధ తెలిపారు. స్థానిక హైస్కూల్‌లో మండల స్థాయిలో సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఏడు హైస్కూళ్లతోపాటు రెండు యూపీ పాఠశాలల నుంచి 82 మంది విద్యార్థులు తయారీ చేసిన 42 నమూనాలను ప్రదర్శించారు. వీటిలో ఫ్లోర్ క్లీనర్, చంద్రయాన్-3, పర్యావరణ పరిరక్షణపై నమూనాలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో డీవీడీ ప్రసాద్, సత్యనారాయణ, మురళీకృష్ణ, నరేన్, హిమబిందు పాల్గొన్నారు.



మాడుగులలో సైన్సు ఫెయిర్‌ను తిలకిస్తున్న ఎంపీపీ రామధర్మజ, వైస్ ఎంపీపీ రాజారామ్

మాడుగుల రూరల్: స్థానిక జెడ్పీ బాలికోన్నత హైస్కూలులో శుక్రవారం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను సర్పంచ్ యడ్ల కళావతితో కలిసి ఎంపీపీ వేమవరపు రామధర్మజ ప్రారంభించారు. మండలంలో 12 హైస్కూళ్లు, 3 యూపీస్కూలుకు చెందిన 35 ప్రాజెక్టులను ప్రదర్శించారు. వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, ఎంఈవోలు బి. దేముడమ్మ, పాండురంగారావు, సీఆర్పీలు, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనం కోసమే సీఎం జగన్

రాయపురాజుపేట పల్లెనిద్రలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



రాయపురాజుపేటలో ప్రజలతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



ఒక ఇంట్లో భోజనం చేసి అక్కడ రాత్రి బస చేసిన ధర్మశ్రీ

చోడవరం: ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ జనంతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా రాయపురాజుపేటలో పల్లె నిద్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శుక్రవారం రాత్రి ఇక్కడ స్థానికులతో కలిసి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఇళ్లకు వెళ్లి గ్రామ సమస్యలు, ప్రభుత్వ పనితీరు, సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలు స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తమ వార్డుల్లో ప్రధాన డ్రైనేజీ లేక ఇబ్బంది పడుతున్నామని పలువురు ధర్మశ్రీకి విన్నవించారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఒకరి ఇంట్లో భోజనం చేసి అక్కడే రాత్రి నిద్ర చేశారు. మాజీ జెడ్పీటీసీ బొడ్డేడ సూర్యనారాయణ, మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, సర్పంచ్‌లు కొరకూటి భోగేష్, దొడ్డి అప్పారావు, మొల్లి ఈశ్వరరావు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు మొల్లి సోమునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల

గొలుగొండ: పాతమల్లంపేటలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జలపు మణికుమారి, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రతీ హామీ నెరవేర్చిన సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలు మరలా గెలిపించుకోవాలన్నారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, మండల గ్రామ సచివాలయం కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు పాణీశాంతారామ్ పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: వై ఏపీ నీడ్స్ జగన్‌లో భాగంగా లోవ పొన్నవోలులో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ సారధ్యంలో సర్పంచ్ వేగ్నిష ప్రభాకర్‌రాజు, ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. సచివాలయ కార్యదర్శి వరహాలునాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జయహో సమ్మేళనం గోడపత్రిక ఆవిష్కరణ



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

నర్సీపట్నం: అష్ఫాఖ్ బిస్మిల్ అమరత్వ దినాన్ని పురస్కరించుకుని ఈ నెల 19న నెల్లూరులో జయహో 2వ జాతీయ సమ్మేళనం విజయవంతం చేయాలని జై భారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కోరారు. దీనికి సంబంధించి గోడపత్రికలను స్థానిక ఎన్టీఆర్ స్టేడియం గాంధీ విగ్రహం వద్ద హిందూ, ముస్లిం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.జె.వి.ప్రసాద్ మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తితో జాతిని ఏకం చేసేందుకు, మతోన్మాదాలను నిర్మూలించేందుకు జయహోను బలపరచాలన్నారు. ఎస్.కె.జిలాని, వెంకట్రావు, లంకా ప్రసాద్, లక్ష్మి, సత్యవతి, సత్యనారాయణ, గోవింద పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి

నర్సీపట్నం ఆర్డీవో జయరాం



ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో జయరాం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ

నర్సీపట్నం: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్డీవో హెచ్‌వి.జయరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఇంధన డిమాండ్ అధికమైనందున విద్యుత్‌ను పొదుపుగా వాడాలన్నారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విడివి రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్‌ను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విద్యుత్‌ను దుబారా చేస్తే డబ్బు దండగవటమే కాకుండా ఇంకెందరికో దొరక్కుండా పోతుందన్నారు. స్టార్ గుర్తు కలిగిన ఎలక్ట్రికల్ వస్తువులను వినియోగించాలన్నారు. టౌన్, రూరల్ డీఈఈలు సత్యానందం, సునీల్ కుమార్, ఏఈలు మనోజ్‌కుమార్, కె.పద్మనాభం, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ జగన్‌మోహన్



మాట్లాడుతున్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు: గ్రామాల అభివృద్ధికి మండల ప్రజా పరిషత్ ద్వారా తోడ్పాటునందించనున్నట్లు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. మండల ప్రజా పరిషత్ బడ్జెట్ సమావేశాన్ని శుక్రవారం ఆయన అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్‌తోపాటు 2024-25 కాలంలో 64 కోట్ల 24 లక్షల 92 వేల రూపాయలతో అంచనా బడ్జెట్‌ను కార్యాలయ సూపరింటెండెంట్ అప్పలరాజు చదవి సభ్యులకు వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి కష్టాల నివారణకు ప్రథమ ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సహకారంతో ప్రాధాన్యతా క్రమంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎంపీడీవో ప్రసాద్, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాగ విజయలక్ష్మి, వర్రి రామునాయుడు, వంటాకు నారాయణమ్మ, పల్లా కన్నమ్మ పాల్గొన్నారు.

'ఆక్రమణపై స్పందించకుంటే నిరాహార దీక్ష'



గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తున్న పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్

మాకవరపాలెం: ప్రభుత్వ భూమిని విక్రయించడంపై అధికారులు వెంటనే స్పందించకపోతే నిరాహార దీక్ష చేపడతామని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు సర్వేశ్వరరావు స్పష్టం చేశారు. మాకవరపాలెంలో సర్వే నంబర్ 172/3 లో మండల పరిషత్‌కు చెందిన వీడీవో క్వార్టర్ భూమిని అమ్మకాలు చేశారంటూ సోమవారం స్పందనలో గ్రామానికి చెందిన రుత్తల నారాయణరావు ఫిర్యాదు చేశాడు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో శుక్రవారం ఈ స్థలం వద్ద గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వీడీవో క్వార్టర్ స్థలంపై తప్పుడు రికార్డులు సృష్టించి అమ్మకాలు చేశారని ఆరోపించారు. జిరాయితీ భూమి అయితే కోర్టు నుంచి అనుమతులు తీసుకుకోవడం ఏమిటని ప్రశ్నించారు. దీంతోపాటు గురువారం అర్ధరాత్రి ఈ స్థలాన్ని మట్టితో కప్పడం ఎందుకన్నారు. మండల పరిషత్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి ఈ స్థలాన్ని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల మాజీ ఉపాధ్యక్షుడు చింతకాయల శ్రీనివాసరావు, వార్డు సభ్యుడు కాగిత రావూజీ, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ కొండలరావుకు ఘన సన్మానం



చైర్మన్ కొండలరావును సన్మానిస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్

మాడుగుల రూరల్: మాడుగుల ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన శానాపతి కొండలరావును శుక్రవారం రాత్రి ఎల్. పొన్నవోలులో వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, సర్పంచ్ వేగ్నిష ప్రభాకర్‌రాజు, గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ కొండలరావు మాట్లాడుతూ తనను నియమించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. తన పదవికి వన్నె తెస్తానన్నారు.